


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 466 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 5 జూలై 2025 | వెల : 4/-




### గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా

## అడుగులు వేస్తున్నాం

- ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న సుస్థిర మైనింగ్ పద్ధతులను తెలుసుకోవడంలో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు చాలా కీలకం
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది
- బొగ్గు, గనుల రంగం ఆత్మనిర్భరత సాధించాలంటే ప్రపంచస్థాయి ఆలోచనల అమలు అవసరం
- ప్రకృతిని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే సుస్థిర మైనింగ్ సాధ్యం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### మీలాంటోళ్లను చూసి

# భయపడం

- టీపీసీసీ భేటీలో ఖర్గే వ్యాఖ్యలు
- "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?
- ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం
- వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది
- కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు



హైదరాబాద్

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం. వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది. అందుకే పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలి" అని సున్నితంగా హెచ్చరించారు. మరో సీనియర్ నేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా తరచూ వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న నేతలకు చురకలంటించారు. - మిగతా3లో



### టీవీకే సీఎం అభ్యర్థిగా

## నటుడు విజయ్

- వేర్పాటువాదులతో పొత్తు ఉండదు: టీవీకే చీఫ్ విజయ్
- బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది
- ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు
- ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు



## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి

- కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు
- గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోంది
- మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం
- మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం

## భాజపాకు మహిళా సారథి?

- రేసులో నిర్మలా సీతారామన్, పురందేశ్వరి!
- జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి
- ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు ఖరారు
- ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు

## రేవంత్.. నిరుద్యోగుల నిర్బంధం, అరెస్ట్ దుర్మార్గం

- 'ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య.
- ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






# టీవీకే సీఎం అభ్యర్థిగా నటుడు విజయ్



తమిళగ వెట్రి కళగం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అలాగే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ పేరును శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. శుక్రవారం ఉదయం చెన్నైలోని పార్టీ ప్రధానకార్యాలయంలో విజయ్ అధ్యక్షతన టీవీకే పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో విజయ్‌ను సీఎం అభ్యర్థిగా ఎన్నుకుంది టీవీకే కార్యవర్గం. అలాగే.. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అంతేకాదు పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

"బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది. ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు"

:::విజయ్

వచ్చే నెలలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని, అటుపై ఎన్నికల దాకా గ్రామగ్రామాన బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించింది. విజయ్‌ను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లేందుకు అవసరమయ్యే కార్యాచరణను సిద్ధం చేయడానికి, దానిని అమలు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది.

అంతేకాదు.. తాజాగా అమిత్ షా చేసిన ఆంగ్ల భాష కామెంట్లు.. తమిళనాడుపై నేరుగా చేసిన దాడిగా టీవీకే పేర్కొంటూ ఖండించింది. బలవంతంగా హిందీని, సంస్కృత భాషను తమిళనాడులో ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తీర్మానంలో టీవీకే స్పష్టం చేసింది. అలాగే.. ఎలక్టోరల్ రివిజన్ చేపట్టాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని టీవీకే తప్పుబట్టింది. ఇది బీజేపీకి అనుకూలంగా జరుగుతున్న ప్రయత్నమేనని, రాష్ట్రంలో మైనారిటీల ఓట్లను తగ్గించే ప్రయత్నమేనని ఆరోపించింది. భారత సినీ పరిశ్రమలో అగ్రహీరోగా కొనసాగుతున్న విజయ్ రాజకీయ రంగ ప్రవేశం గురించి తమిళనాట మాత్రమే కాదు.. యావత్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనూహ్యంగా.. 2024 ఫిబ్రవరి 2వ తేదీన సెక్యులర్ సోషియల్ జస్టిస్ అనే సిద్ధాంతంతో తమిళగ వెట్రి కళగం పార్టీని విజయ్ ప్రకటించారు. అదే ఏడాది అక్టోబర్ 27న విల్లుపురం జిల్లా విక్రవండిలో తొలి రాజకీయ మహాసభ నిర్వహించగా.. అది సూపర్ సక్సెస్ అయ్యింది. ఆ మహాసభ వేదికగా.. తన పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు ప్రకటించారాయాన. పెరియార్, అంబేద్కర్, కామరాజ్, వేలు నాచియార్ తదితరుల ఆశయాలపై నడుస్తానని స్పష్టం చేశారు. అప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. నీట్, జాతీయ నూతన విద్యా విధానం.. త్రిభాషా సిద్ధాంతం అమలు లాంటి అంశాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందిస్తూ రాజకీయంగానూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు.

# అమెరికా విషయంలో ఆచితూచి అడుగులు



**న్యూఢిల్లీ :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500% పన్నులు విధిస్తామన్న అమెరికా బెదిరింపులపై కేంద్ర మంత్ర జై శంకర్ స్పందించారు. ఈ అంశం భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తన నిర్ణయం తీసుకుంటుందని, అమెరికా చర్యలను గమనిస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా ఆంక్షలు విధిస్తే భారత్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.ఆంక్షలు కొనసాగుతున్నా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామనే అమెరికా బెదిరింపులపై భారత విదేశాంగా శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. వాషింగ్టన్ డీసీలో బుధవారం జరిగిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తున్న దేశాలపై అమెరికా విధించబోయే 500 శాతం దిగుమతి సుంకాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. అమెరికా కాంగ్రెస్ సభ్యుడు లిండ్సే గ్రాహమ్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "లిండ్సే గ్రాహమ్ ప్రతిపాదించిన బిల్లు అమెరికా కాంగ్రెస్ చర్య అయితే అది భారత ప్రయోజనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున మేం దానిని గమనించాల్సిందే" అని జైశంకర్ పేర్కొన్నారు.ఇంధన భద్రతల విషయంలో భారత్‌కు ఉన్న ప్రయోజనాలను మేము ఆయనకు (గ్రాహమ్) స్పష్టంగా వివరించాం... ఈ సమస్య ఎదురైనప్పుడు తగిన విధంగా స్పందిస్తాం" అని ఆయన అన్నారు. అమెరికా రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ఇటీవల ఏబీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ:. "రష్యా నుంచి ఉత్పత్తులు కొంటూ ఉక్రెయిన్‌కు సహాయం చేయకుంటే అప్పుడు మీ ఉత్పత్తులపై 500 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తాం" అని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లును ఆమోదించినట్లు గ్రాహమ్ వెల్లడించారు. ఈ బిల్లుకు ఇప్పటికే 84 మంది సెనేటర్లు సంతకం చేశారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్న వేళ ట్రంప్ బెదిరింపులకు దిగారు.ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తర్వాత.. ఆ దేశంపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా చమురుకు డిమాండ్ తగ్గిపోవడంతో తక్కువ ధరకే విక్రయించడానికి రష్యా ముందుకొచ్చింది. ఈ చమురును రాయితీపై భారత్ దిగుమతి చేసుకుంటోంది. మే 2025 నాటికి, రోజుకి 1.96 మిలియన్ బ్యారెల్ల రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఈ మార్పుతో రష్యా చమురు, భారత మొత్తం ముడి చమురు దిగుమతుల్లో 1 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది. ఇది అమెరికాకు అత్యంత ఆందోళనకర విషయం కావచ్చు.కాగా, దీనిపై విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందిస్తూ.. "భారత్–అమెరికా సంబంధాల విషయంలో మేమే నిర్ణయం తీసుకుంటాం.. పాకిస్థాన్ కాదు" అని పేర్కొంటూ ఇటీవల భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాగా, ఈ బిల్లు అమెరికా పార్లమెంటులో మ దారి తీసే అవకాశమున్నా, భారత్ మాత్రం తన జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతల విషయంలో స్పష్టమైన దృక్కోణాన్ని చూపించింది. అమెరికా సరైన దౌత్యపరమైన మార్గాన్ని ఎంచుకుంటుందా? లేక వాణిజ్య యుద్ధానికి దిగుతుందా? అనేది త్వరలో తేలనుంది.

# టూరిస్ట్ స్పాట్‌కు కర్రెగట్టు



**రాయ్ పూర్ :** ఊటీని సందర్శించడానికి దేశవ్యాప్తంగా పర్యాటకులు ఆసక్తి చూపిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా కూడా సందర్శకులు వస్తూ ఉంటారు. అయితే తెలంగాణ వాసులు ఇకపై వేసవికాలంలోనే కాదు.. ఏ కాలంలో కూడా ఊటీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఊటీని అందుబాటులోకి తీసుకురానుం ది. తెలంగాణలో ఉన్న కర్రెగుట్టల ప్రాంతాన్ని కేంద్రం పర్యా టక క్షేత్రంగా అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే దీనికి సంబం ధించిన ఏర్పాట్లు కూడా పూర్తయినట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ ప్రాంతంలో మావోయిస్టులను కేంద్రం ఎరివేసింది. చాలా రోజులపాటు కేంద్ర బలగాలు ఈ ప్రాంతంలో తిష్ట వేశాయి. మావోయిస్టులను భారీ సంఖ్యలో హతమార్చాయి. మంటూ వేసవిలో మావోయిస్టుల ఏరివేతను అత్యంత విజయవంతంగా చేపట్టాయి. దీంతో ఈ ప్రాంతం మావోయిస్టుల నుంచి కేంద్ర బలగాల చేతిలోకి వచ్చింది. ఇక్కడ కొండలు, చెట్లు, జలపాతాలు అద్భుతంగా ఉన్న నేపథ్యంలో.. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా ప్రణాళికలను రూపొందిం చినట్టు సమాచారం.కర్రెగుట్టల ప్రాంతంలో వాతావరణం అద్భుతంగా ఉంటుంది. ఒకరకంగా ఇది ఊటీ లాగానే ఉంటుంది. ఊటికి మించిన గుహలు ఎక్కడ ఉన్నాయి. ఇక జలపాతాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అడవులయితే అత్యంత దట్టంగా ఉంటాయి. ఇక్కడ వాతావరణం వేసవిలో కూడా అద్భుతంగా ఉంటుంది. అందువల్లే ఈ ప్రాంతాన్ని తెలంగాణ ఊటీ లాగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది.. దీనికి సంబంధించి కేంద్ర హోం శాఖ మంత్రి కూడా సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతం దట్టమైన అడవి మధ్యలో ఉన్న నేపథ్యంలో పర్యాటకులకు భద్రత కల్పించే బాధ్యత కూడా కేంద్రం తీసుకుంటుందని తెలుస్తోంది. ఇక్కడ అతిపెద్ద సాయుధ బలగాల శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది..ఇక్కడి వాతావరణం విభిన్నంగా ఉండడం.. మండువేసవిలోనూ చల్లగా ఉండడంవల్ల.. పర్యా టకంగా అభివృద్ధి చేయాలని కేంద్ర భావిస్తున్నట్లు తెలుస్తోం ది.. ఇక్కడ భారీగా రహదారులు నిర్మించాలని.. పర్యాటకు లకు అనుకూలంగా ఉండే విధంగా హోటల్స్, రిసార్టులు నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుం డా ఇతర హంగులు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోట కాబట్టి ప్రతి ఐదు కిలోమీటర్ల కు ఒకటి చొప్పున ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్ నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా భద్రత కల్పిస్తాయని సమాచా రం. మరికొద్ది రోజుల్లో ఈ ప్రాంతం అభివృద్ధికి సంబంధించి కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇస్తుందని తెలుస్తోంది.

# భాజపాకు మహిళా సారథి?



**ఢిల్లీ:** సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (భాజపా) ముమ్మరంగా నిర్వహిస్తోంది. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను ఖరారు చేశారు. మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలకూ మరికొన్ని రోజుల్లో కొత్త నేతలను నియమించనున్నారు. ఆ తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. జాతీయ అధ్యక్ష పదవి రేసులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ భాజపా ఎంపీ పురందేశ్వరి, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

### నిర్మలా సీతారామన్

భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతు న్నారు. ఇటీవల భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్మలా సీతారామన్.. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా, పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లను కలిసినట్లు తెలుస్తోంది.

### దగ్గుబాటి పురందేశ్వరి

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భాజపా జాతీయ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ఆమె భాజపా ఆంధ్రప్రదేశ్ యూనిట్ చీఫ్‌గా పని చేశారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుయుక్తుల్ని అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్ష బృందాల్లోని ఓ బృందానికి పురందేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. ఫ్రాన్స్, యూకే, ఈయూ, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ దేశాల్లో పర్యటించి.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు స్పష్టంచేశారు.

### వానతీ శ్రీనివాసన్

భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి



**ఢిల్లీ:** భారత్‌లో మైనార్టీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించట్లేదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని.. కాంగ్రెస్‌కు మాత్రమే లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బిహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఏఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ.. " మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఏఐఎంఐఎం చేరినా పెద్దగా ప్రభావం ఉండబోదు. కానీ, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు" అని అన్నారు.

## కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం..
## మూడు జిల్లాల్లో అలెర్ట్




**తిరువనంతపురం:** కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం రేపుతున్నది. ఇద్దరు వ్యక్తుల్లో నిపా వైరస్ లక్షణాలు గుర్తించారు. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కోజికోడ్, మలప్పురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు అనుమానిత నిపా కేసులు వెలుగులోకి వచ్చాయి. మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. కాగా, కేరళలో మరోసారి నిపా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్యపరంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా అసహజ మరణాలు సంభవించాయా అన్నది తనిఖీ చేయాలని అధికారులను కోరినట్లు వివరించారు.

## బీహార్ ఘట్ బంధన్‌తో మజ్లీస్ బంధం



**పాట్నా :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. "మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్‌లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్‌లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది" అని ఒవైసీ తెలిపారు. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురిలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. "వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.." అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్‌లో ఓటర్ల జాబితాల "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు."ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. "ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి" అని ఆయన ఎక్స్‌లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

# గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా అడుగులు వేస్తున్నాం



**హైదరాబాద్:** గ్రీన్ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకోసం కోల్ గ్యాసిఫికేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ డైవర్సిఫికేషన్, పెద్దమొత్తంలో మొక్కల పెంపకం, తవ్వకం పూర్తయిన గనుల రీపర్పసింగ్ వంటివాటిపై మోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో అట్టహాసంగా వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న సుస్థిర మైనింగ్ పద్ధతులను తెలుసుకోవడంలో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు చాలా కీలకమని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుందని ఉద్ఘాటించారు. బొగ్గు, గనుల రంగం ఆత్మనిర్భరత సాధించాలంటే ప్రపంచస్థాయి ఆలోచనల అమలు అవసరమని చెప్పుకొచ్చారు. ప్రకృతిని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే సుస్థిర మైనింగ్ సాధ్యమని తెలిపారు. బొగ్గు, ఇతర మినరల్స్ ఉత్పత్తి, ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికతకు ప్రోత్సాహం అందించడం మోదీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు కిషన్‌రెడ్డి. ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో.. బాధ్యతాయుతంగా మైన్ క్లోజర్‌పై దృష్టిపెట్టడం కూడా చాలా కీలకమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందుకోసం సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చామని అన్నారు. ఇందుకోసం త్వరగా అనుమతులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. గనుల కోసం భూములు ఇస్తున్న వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు మోదీ సర్కార్ కృషిచేస్తోందని చెప్పుకొచ్చారు. ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం, పరిశోధనలకు, అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ ద్వారా ఎక్స్‌ప్లొరేషన్‌ను మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ సంస్థలను కూడా ఎక్స్‌ప్లొరేషన్ చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మూణ్నాళ్ల ముచ్చటే అన్నారు.. అపోహలను పటాపంచలు చేశాం



**హైదరాబాద్:** మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఢిల్లీలో ఉండే మోదీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు.

**చర్చకు సిద్ధమా..**

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు.

**రైస్ ఉత్పత్తి, కొనుగోలు**

ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**ఒడిదొడుకులు అధిగమించి ముందుకెళుతున్నాం**

"కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం.

**ముఖ్య అతిథిగా..**

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం**

"గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.
దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు.

**ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?**

దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా?

**మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా?**

ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపూర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్‌గాంధీ, నేను మణిపూర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్ వాసులు భారతీయులు కాదా? సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్‌షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు" అని ఖర్గే విమర్శించారు.
రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు.
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.

## మీలాంటోళ్లను చూసి భయపడం

-మొదటిపేజీ తరువాయి

"కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మన ప్రతీ మూమెంట్ ప్రజలు గమనిస్తారు. అందుకే ఆచితూచి వ్యవహరించాలి. మీ వ్యవహార శైలితో పార్టీకి కొత్త నష్టం చేస్తే ఊరుకోం. పార్టీ ఉంటేనే మీరుంటారు. సొంత ఎజెండాతో పనిచేసే వారిపై వేటు తప్పదు. పార్టీ, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలి. జిల్లాల వారీగా ఆశావహుల లిస్టును పీసీసీ సిద్ధం చేయాలి అని సూచించారు. ఈ మీటింగ్ వేదికగా.. పార్టీ పదవులు, ప్రభుత్వ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే టీపీసీసీకి డెడ్ లైన్ విధించారు. "ఈ నెల 30 లోపు పోస్టులన్నీ భర్తీ చేయాలి. పదవులు భర్తీ కాకుంటే పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దే బాధ్యత" అని ఖర్గే అన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ కలగజేసుకుని ఇంచార్జీ మంత్రులు బాధ్యత తీసుకొని పదవుల భర్తీ కోసం లిస్టులు టీపీసీసీ చీఫ్‌కు పంపాలని చెప్పారు. ఆ వెంటనే ఖర్గే మరోసారి 'పార్టీలో పనిచేసిన వారికి.. అర్హత ఉన్నవాళ్లకే పదవులు ఇవ్వాలి" అని సూచించారు. టీపీసీసీ విస్తృత స్థాయి, కార్యవర్గ సమావేశాల్లోనూ ఖర్గే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసలు గుప్పించారు. మేనిఫెస్టో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ కృషి అభినందనీయం. హామీలను అమలు చేసే ఏకైక పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది. తెలంగాణ లో పరిపాలన బావుంది, పార్టీ కార్యకర్తల పనితీరు బావుంది. పార్టీ మీ అందరికీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలి. 50 ఏళ్ల క్రితం జరిగిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. 11 ఏళ్ల వారి పాలనలోని ఎమర్జెన్సీ పరిస్థితులు గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అని ఖర్గే ప్రసంగించారు.

**జడ్చర్ల ఎమ్మెల్యేపై పీసీసీ చీఫ్ ఆగ్రహం**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహంతో ఉన్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీని పీసీసీ చీఫ్ ఆదేశించారు. సోమవారం జరగబోయే క్రమశిక్షణ కమిటీ సమావేశంలో ఈ నోటీసులు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ

**హైదరాబాద్:** సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ నిర్వహిస్తోందని తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని వ్యాఖ్యానించారు. గ్యారెంటీలు, హామీల పేరుతో హడావుడి తప్ప అమలులో మాత్రం శూన్యమని విమర్శించారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసి.. ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి భీమ్ పేరుతో నాటకమాడుతోందన్నారు. ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలకు తూట్లు పొడిచి.. న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు.

## రేవంత్.. నిరుద్యోగుల నిర్బంధం, అరెస్ట్ దుర్మార్గం



**హైదరాబాద్:** ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్‌కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు అంటూ విమర్శించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా.. 'ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా?. అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీని పిలిపించి మరీ నిరుద్యోగులతో చాయ్ పే చర్చ పెట్టిన రేవంత్‌కు గద్దెనెక్కిన తరువాత జాబ్ క్యాలెండర్ అసలు గుర్తే లేదా?. చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్బంధించడమే దారుణమైతే, ఇవాళ సచివాలయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గం. యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ పెద్దలను పిలిపించి మరీ మోసం చేసిన రేవంత్ ఏడాదిన్నర కాలంలో పట్టుమని పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రక్రియ పూర్తి చేసిన 60వేల ఉద్యోగాలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న చేతకాని ముఖ్యమంత్రిని నిరుద్యోగులు ఎప్పటికీ క్షమించరు. ఓవైపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇంకెప్పుడు అని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే.. మరోవైపు నిరుద్యోగులు నోటిఫికేషన్లే వద్దంటున్నారని బుకాయించడం కాంగ్రెస్ సర్కారు దిగజారుడుతనానికి నిదర్శనం. ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రికి నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం. చలో సచివాలయం కార్యక్రమాన్ని చేపట్టిన నిరుద్యోగులను అక్రమంగా అరెస్టుచేసి వారి గొంతులు నొక్కలేరు. వెంటనే వారందరినీ బేషరతుగా విడుదల చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలి. లేకపోతే రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించి రేవంత్ సర్కారు మెడలు వంచుతాం.. కాంగ్రెస్ సర్కారు చేసిన ద్రోహాన్ని గడపగడపకూ తీసుకెళ్లి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెడతాం.. జై తెలంగాణ అని వ్యాఖ్యలు చేశారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేందుకు టీజీపీఎస్సీ సమాయాత్తమవుతోంది. పాఠశాల విద్యాశాఖ పరిధిలో దాదాపు 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల (డిప్యూటీ ఈఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు 110 అధ్యాపకులు, 8 పీడీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు విద్యాశాఖ ఇప్పటికే టీజీపీఎస్సీకి అందించింది. నిజానికి, పాఠశాల విద్యాశాఖ పరిధిలో డిప్యూటీ ఈఓలు, ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలు, ఎస్సీఈఆర్టీలోని అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకులతోపాటు మొత్తం 134 పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ 2022లోనే అనుమతి ఇచ్చింది. ఇందులో 24 డిప్యూటీ ఈఓ, 110 అధ్యాపక, సీనియర్ అధ్యాపక పోస్టులు ఉన్నాయి. ఈ 134 పోస్టులతో పాటు తాజాగా దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 8 ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టులు భర్తీ చేసేందుకు కమిషన్‌కు ప్రతిపాదనలు అందాయి. మొత్తంగా 142 పోస్టులకు త్వరలోనే 5 వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. ఉమ్మడి తెలంగాణ పరిధిలో మొత్తం 72 డిప్యూటీ ఈఓ పోస్టులు ఉండేవి. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున గతంలో కేటాయించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు రెండే ఉన్నప్పటికీ.. జనాభా, పాఠశాలలు

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా







**ప్రజల పక్షాన నిరంతర పోరాటం..**

**నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై04(సూర్యరేఖ)** ప్రజల కోసం పనిచేయడానికి నిరంతరం సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నియోజకవర్గం పరిధిలోని భవానీకా లనీ స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీలో దెబ్బతిన్న సీసీ రోడ్లను,మరికొన్ని నూతన సీసీ రోడ్ల కోసం భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,డ్యామేజ్ అయిన మ్యాన్ హెూల్స్ కవర్ కు సంబంధించి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ జలమండలి అధికారుల తో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శం గా తీర్చిదిద్దడం జరుగుతుందని వెల్లడించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సమస్యలు లేకుండా తగిన పరిష్కార చర్యలు చేపడుతామన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను దశలవారిగా ప్రాధాన్యత క్రమంలో పరిష్క రించనున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేక ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నమన్నారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల ను దశలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.డివిజన్ పరిధి లో ఎన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వివరించారు.డివిజన్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే కాలనీవాసులు తన దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి ఎల్లప్పుడు సంసిద్ధం గా ఉంటానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరోత్తం రెడ్డి,చక్రధర్ లక్ష్మణ్ రూపేష్ సత్యనారాయణరెడ్డి బాలరాజ్ సురేష్ ముదిరాజ్ రఘు ముదిరాజ్ వందనం చంద్రకాంత్ నాగరాజు హరికృష్ణ,సుగుణ చంద్ లక్ష్మణ్,ఎన్ను శంకర్ రెడ్డి,జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ జలమండలి సాదిక్ అలీ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రొసిడింగ్ పైనే శంకుస్థాపనలు

**కాంగ్రెస్ అభివృద్ధి శూన్యం**

**రంగులు మార్చి ప్రారంభోత్సవాలు**

**మెదక్ మెడికల్ కాలేజీ తెచ్చింది మేము**

**వంద పడకల నుండి 50 కి కుదించారు**

**19 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి రాలేదు ఎమ్మెల్యే తేలేదు**

**25 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులను తీసుకొచ్చే దమ్ముందా?**

**కేసీఆర్ చేసిన పథకాలనే చెప్పుకుంటున్నారు**

**అంతం కాదు ఆరంభం దేనినైనా ఎదుర్కొంటాం**

**అడిగిన వారిపై దౌర్జన్యాలు కేసులు ఇకనైనా మానుకోవాలి**

**ప్రజలు అమాయకులు కారు ఎప్పుడు మోసపోరు**

**విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.**





**రామాయంపేట,జూలై04(సూర్య రేఖ)** కొత్త సీసా లో పాత సారా పోసినట్లు కాంగ్రెస్ బిఆర్ఎస్ పథ కాలను తమ పథకాలుగా నూతనంగా ప్రవేశపెట్టి నట్లు చెప్పుకుంటున్నదని మెదక్ మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఆమె రామాయంపేట పట్టణంలోని బీఆర్ఎస్ నూతన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలు జరిగి 19 నెలలు కావస్తున్న ఒక పైసా అభివృద్ధి జరగలేదని జరిగిందంతా శూన్యమైన అని ఆమె విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన ప్రొసీడింగ్ ఇచ్చిన తెచ్చిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మళ్లీ ప్రారంభోత్సవాలు శిలాఫలకాలు శంకుస్థాపనలు చేస్తూ కొబ్బరికాయలు కొట్టడం హాస్యాస్పదమని ఆమె అన్నారు.రామాయంపేట పట్టణంలో గత వారం నుండి 12 వార్డుల్లో వివిధ ప్రాంతాల్లో తన హాయంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను ప్రొసిడింగ్ ఇచ్చి చేసిన పనుల పై కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నూతనంగా ప్రకటిస్తూ తామే తీసుకువచ్చినట్లు చెప్పుకోవడం ప్రారంభోత్సవాలు నిర్వహించడం విడ్డూరమన్నారు అన్నారు. రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం టిఆర్పిఏ నుండి వచ్చిన రూ.20 కోట్ల నిధుల నుండి 10 కోట్లకు ప్రొసిడింగ్ ఇచ్చిన అన్ని కార్యక్రమాలపై ఒక పైసా కూడా తీసుకురాకుండా కనీసం మంత్రులను ముఖ్యమంత్రిని కూడా కల్వకుండా సిద్ధంగా ఉన్న తన ఐయంలో ప్రొసీడింగ్ ఇచ్చిన కార్యక్రమాలపై ప్రారంభోత్సవా లు శిలాఫలకాలు కొబ్బరికాయలు కొట్టడం ఆమె ప్రశ్నించారు కేసీఆర్ హయంలో ఇచ్చిన అభివృద్ధి పనులను పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకొంటూ తాము చేసినట్లు పాత నిధులను వాడుకుంటూ కొత్త నిధులకు ఏమాత్రం కూడా తీసుకురావడం లేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద అభివృద్ధి పనులకు గాని ఎలాంటి కొత్త నిర్మాణాలకు ఒక్క పైసా లేదని బహిరంగం గా చెప్పడం ఇది బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమాలని ప్రజల ముందుకు కాంగ్రెస్ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు కేబుల్ 33 నూతన ట్రాన్స్కో కార్యాలయాలను నిర్మించిన ఘనత తమరి అన్నారు.సుమారు 30 కరెంటు కార్యాలయాలు నిర్మించినట్లు ఆమె తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ లకు కోటి రూపాయలతో రోడ్డు ప్రకటించి ప్రొసీడింగ్ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అని ఆమె అన్నారు.దానిపై కూడా ఎమ్మెల్యే తన గట్టు అభివృద్ధి ప్రకటించుకొని ప్రారంభోత్స వం చేశారన్నారు.మీకే దమ్మంటే నిలిచిపోయిన 25 కోట్ల ఎస్డిఎఫ్ నిధులను తీసుకువచ్చి చేసి చూపండి అభివృద్ధి చేయండి మేము కూడా హర్షి స్తామని ఆమె అన్నారు.కేసిఆర్ పై అడ్డగోలుగా మాట్లాడితే అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. కేసులు దౌర్జన్యాలు మాని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి అభివృద్ధి కొరకు నిధులు తేవాలని ఆగిపోయి న రామాయంపేట 25 కోట్ల మెదక్ 50 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు తేవాలని ఆమె డిమాండ్ చేశారు. మెదక్కు మెడికల్ కాలేజీని అసెంబ్లీలో ప్రకటింప జేసి వంద పడకల నర్సింగ్ మెడికల్ కాలేజీని తీసుకురావడం జరిగిందని ఆమె సమావేశంలో ప్రొసిడింగ్ పేపర్ను చూపించడం జరిగింది.దాన్ని మెదక్ ఎమ్మెల్యే తానే మెడికల్ కాలేజీ ప్రొసీడింగ్ తెచ్చినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు.అం తేకాక 100 పడకల మెడికల్ కాలేజీని 50 పడకల కాలేజీగా మార్చడం జరిగిందని ఆమె అన్నారు.గత ప్రభుత్వంలో ఇల్లు కూడా రాలేదన్న వాదనపై ఆమె రామాయంపేట పేదవారికి 304 ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. రామాయంపేట మెయిన్ రోడ్డు మసీద్ నుండి గాంధీ వరకు రూ.10.84 కోట్లతో వేసే రోడ్డులో నష్టపోయే వారికి 54 ఇండ్లను కూడా నిర్వహించి న సంగతి తెలుసుకోవాలని ఆమె గుర్తుచేశారు. రామాయం పేటకు డివిజన్ ను డిగ్రీ కాలేజీని తీసుకువచ్చామ న్నారు.డివిజన్ తీసుకువచ్చిన ఇంతవరకు గెజిట్ రాలేదన్న విలేకరుల ప్రశ్నకు ఆ పని 19 నెల నుండి ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నడిపించవలసిందిగా చేయవలసిన బాధ్యత వారిదని ఆమె అన్నారు.రామాయంపేట క్రీడల స్టేడియం గురించి అడిగినప్పుడు వాటికి సంబం ధించి స్టేడియం నిధులు తిరిగివెళ్ళిపో యాయని అది కూడా కాంగ్రెస్ అయంలేని జరిగిందని ఆమె ఆరోపించారు.మండల పరిషత్ కార్యాలయంలోని పశువుల ఆస్పత్రి 50 సంవత రాల నుండి కూడా శిథిలవస్తులో ఉండి కూలిపోయిన విషయంలో ప్రశ్నించగా దానికి నిధులు కేటాయించామని,కానీ ఇప్పుడు ఉన్న అధికారం నాయకులు పట్టించుకోవ డంలేదని ఆమె అన్నారు. ప్రజలు అమాయకులు కారని వారు ఎప్పటికీ మోసపోరని తగిన గుణ పాఠం కాంగ్రెస్ పార్టీకి చెప్పడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,సిఎస్ సిసిఎస్ చైర్మన్ భాజీ చం ద్రం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయ లక్ష్మి యాదగిరి మాజీ ఎంపీటీసీ ఎస్కే హైమద్ కొండల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి ఉమామహేశ్వర్ అస్నాద్దీన్,మాజీ సర్పంచు లు మాజీ ఎంపీటీసీలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**కామారెడ్డి,జూలై04(సూర్య రేఖ)** ఆరేపల్లి గ్రామంలో రైతులు ప్రవీణ్,దిలీప్ కుమార్ ల పంట భూములలో భూ భారతి రెవిన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి రెవిన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఆయా రైతుల భూవిస్తీర్ణంలో తేడాలను సరి చేసేందుకు సమీప భూముల రైతులను కూడా పిలిపించి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూభారతి చట్టంలో ఉన్న ముఖ్యమైన అంశాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన అనేది ఒక ముఖ్యమైన అంశమని అన్నారు.రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడే లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని రాజంపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన 1642 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి భూభారతి చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ జానకిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ జ్యోతి పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహాలను నిర్మించుకునేందుకు ముందుగా ఐకెపి ద్వారా నిరుపేద లబ్ధిదారులకు రుణాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ సౌకర్యాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.తలమడ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ సందర్శించి లబ్ధిదారు బోయిన శ్యామల సుధాకర్ దంపతులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ఇసుక,మొరం ఎక్కడినుండి తీసుకొస్తున్నారని,ఎంత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ వరకు పని పూర్తి ఐనా ఇంకా ఎందుకు తొందరగా పిల్లర్స్,స్లాబ్ వేసుకోవడం లేదని అడిగారు.బేస్మెంట్ వరకు పూర్తయిన పనులకు సోమవారం డబ్బులు ఖాతాలో పడతాయని అన్నారు. వెంటనే పిల్లర్స్,స్లాబ్ పని ప్రారంభించాలని సూచించారు.ఈ గ్రామంలో మంజూరైన అన్ని ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగిందని అలాగే మండలంలో ముగ్గు పోయకుండా పెండింగ్ లో ఉన్న అన్ని ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని హౌసింగ్ ఏఈ రామును ఆదేశించారు.ఇందిరమ్మ గృహ నిర్మాణాలకొరకు మండలంలో ఇసుక,మొరం సమస్య లేకుండా చూడాలని తాసిల్దార్ జానకి,ఎంపీడీవో రఘురాంలను ఆదేశించారు. బేస్మెంట్ పూర్తయి చాలా రోజులైనా ఇంకా తర్వాత నిర్మాణాలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించి ఏమన్నా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి ముందుగా ఐకేపీ ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం రుణ సౌకర్యాన్ని కల్పించినందున ఈ అవకాశాన్ని ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల కు ఉపయోగించాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కామారెడ్డి ఆర్డీఓ జ్యోతి,హౌసింగ్ పిడి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ తలమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్,మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్లో ఆకస్మికంగా విజిట్ చేశారు.ముందుగా జడ్పీహెచ్ఎస్ లోని పదవ తరగతి గదిలో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారికి గణిత సమస్యలను పరిష్కరించేందుకు సూచనలు చేశారు.విద్యార్థులతోనే గణిత ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు.తర్వాత 9వ తరగతి,7వ తరగతి గదులలో విద్యార్థుల తో ఇంగ్లీష్ రీడింగ్ చేయించారు.ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్ ఇస్తున్నందున విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతిరోజు యూనిఫామ్ వేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని ఉట్ల ఉషశ్రీ ఫిజిక్స్ లో చూపిన ప్రతిభకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సికింద్రాబాద్ రోటరీ క్లబ్ వారు అందజేసిన 30 రీడింగ్ టేబుల్స్ ప్రారంభించారు. అనంతరం ప్రైమరీ స్కూల్,జడ్పీ స్కూల్ విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులతో కలిసి ప్లేటు పట్టి భోజనం వడ్డించుకుని వారితో నేలపై కూర్చుని ఆహారం భుజంచి రుచి చూశారు.ప్రైమరీ స్కూల్ కిచెన్ షెడ్ సరిగా లేకపోవడంతో రూ.50వేల రూపాయలను మంజూరు చేస్తూ కిషన్ షెడ్ రిపేర్ చేయించుకోవాలని ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ ను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో రఘురాం,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో జ్యోతి తహసీల్దార్ జానకి,మండల విద్యాధికారి పూర్ణచందర్,జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ బిక్షపతి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

**నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి**

**కోరుట్ల :** శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రశాంతమైన కోరుట్ల గా తీర్చిదిద్దుతానని నూతన బాధ్యతలు చేపట్టిన కోరుట్ల ఎస్సై-1 చిరంజీవి పేర్కొన్నారు.కోరుట్ల ఎస్సై గా బాధ్యత నిర్వహించిన శ్రీకాంత్ ఇటీవల ఇతర పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, ఆయన స్థానంలో చిరంజీవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించిన ప్రతి వ్యక్తికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని,ప్రజలకు ఎటువంటి ఫిర్యాదు చేయడానికైనా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. విధి నిర్వహణలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తామన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ విధి నిర్వహణలో తమకు సహకరించాలని ఎస్సై కోరారు.శాంతి భద్రతల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గంజాయి నియంత్రించడంలో అందరి సహకారం కావాలన్నారు. ఎవరు ఏ సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ప్రజలు దానికి సహకరించాలన్నారు.

# ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు...





**పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలింపు**

**ఉప్పల్,జూలై 04(సూర్యరేఖ)** జైబాపు,జైభీం,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జరిగే బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో శుక్రవారం నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులను సభకు తరలించారు.ఈ సందర్భంగా వార్డు,గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతారు.జాతీయ అధ్యక్షులు తొలిసారిగా ఖర్గే రాష్ట్రానికి వచ్చినట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.గ్రామ,వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివెళ్లారు.

## ఘనంగా స్వామి వివేకానంద 123వ వర్ధంతి అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో

**ఉప్పల్,జులై 4 (సూర్యరేఖ)** స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా స్వామి వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి సంఘ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఈరెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని,ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయ న్నారు.ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని అన్నారు. స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ



సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువక్ సంఘ్ ముఖ్య సలహాదా రులు ముక్కాల రామకృష్ణ ముదిరాజ్,ఠాకూర్



ఉమేష్ సింగ్,ముక్కాల హరికృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్, చిలువేరు సత్యనారాయణ,విశ్వనాధ్ లక్ష్మణ్,మహేష్,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లి ఖార్జున్ ఖర్గే బహిరంగ సభకు తరలివెళ్లిన హబ్సిగూడ కాంగ్రెస్ శ్రేణులు

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి**

**ఉప్పల్,జులై 04 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ గ్రామ, డివిజన్ స్థాయి నేతలతో మల్లిఖార్జున్ ఖర్గే బహిరంగ సభకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళాలు భారీ ఎత్తున తరలివెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్రనాయక్ (ధర్మా)హబ్సిగూడ



డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,హబ్సిగూడ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న,హబ్సిగూడ శ్రీరామ మందిరం చైర్మెన్ చింతలబాబు అధిగంగాధర్,సుమన్ నాయక్,సాయికిరణ్,విశాల్, అసలం ఇర్ఫాన్ ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్,జులై 04(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్లో శుక్రవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు విస్తృతంగా పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు రేవునరసింహ కురుమ విజ్ఞప్తి మేరకు ఎండోమెంట్ కాలనీ,గోఖలేనగర్ లలో కార్పొరేటర్,అధికారులతో కలిసి పర్యటించి మంచినీరులో ప్రెజర్,సివరేజ్ సమస్యలపై కాలనీ సంఘాల వారితో కలిసి అధికారులకు సమస్యల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజలు తన దృష్టికి



తీసుకువచ్చిన సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకువచ్చానని వారు త్వరలోనే పరిష్కరిస్తారని



తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, శ్యాం ప్రసాద్ సురేష్ కులకర్ణి రవి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### వేముల చిన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ఉప్పల్,జూలై04(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు వేముల చిన్న పుట్టినరోజు సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కవిత చిన్నకు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోపు సదానంద్, ఉద్యమకారులు సంపత్ రావు,కుమారస్వామి, గుప్తా,రామకోటి తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి పార్టీ నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,జూలై 04(సూర్యరేఖ)** బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎన్.రామచందర్ రావుని వారి నివాసంలో నాచారం డివిజన్ కి చెందిన బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రామచంద్రరావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు ,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి,జిపీల్లా ఓబీసీ మోర్చా నాయకులు బిరాధర్ హన్మంత్,శ్రీధర్ రెడ్డి,గంధమల్ల గోపి,యోగేశ్వర్ రెడ్డి,నవీన్ గౌడ్,వేణుగోపాల్ రెడ్డి, క్రాంతి కుమార్,శ్రీధర్ రెడ్డి,నవీన్ కుమార్ చింటు, పాపి రెడ్డి,మంజులవాణి,అరుణ,కళావతి, పార్వతి నాచారం డివిజన్ బిజెపి నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు ఉన్నారు.

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా భాద్యతలు స్వీకరించనున్న మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావుకు గుర్రం శివశంకర్ హార్దిక శుభాకాంక్షలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 4(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది,ఏబీవీపీ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు భాద్యతలు స్వీకరించనున్న సందర్భంగా జియాగూడ డివిజన్ బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గుర్రం శివశంకర్ మాట్లాడుతూ రాంచందర్ రావు న్యాయవాదిగా,ఎమ్మెల్సీగా,బీజేపీ సీనియర్ నాయకుడిగా తమ అనుభవంతో పార్టీ మరింత బలోపేతం చేయగలరన్న విశ్వాసం తనకుందని ఉందన్నారు.ఆయన నాయకత్వంలో బీజేపీని నూతన దిశకు నడిపించగలరని తెలిపారు.తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి ఉందని రాష్ట్రంలోని ప్రతి కార్యకర్తను చైతన్యవంతం చేసి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని గుర్రం శివశంకర్ అన్నారు

# సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూలై 04 (సూర్యరేఖ)** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలోని విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి,రాగిడి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పటేల్ కుంట చెరువును సుందరీకరిస్తాం





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం,జూలై04(సూర్యరేఖ)** నాచారంలోని పటేల్ కుంట చెరువును త్వరలోనే సుందరీకరిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.గత కొద్ది రోజులుగా పటేల్ కుంట చెరువులో విపరీతంగా గుర్రపు డెక్క పెరగడంతో చుట్టుపక్కల ప్రాంత ప్రజలు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,బాబానగర్,ఎర్రకుంట,రామ్ రెడ్డినగర్, నాచారం ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే జోనల్ కమిషనర్, ఎంటమాలజీ అడిషనల్ కమిషనర్ పంకజతో మాట్లాడి చెరువులో పూర్తిగా పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించాల్సిందిగా ఎమ్మెల్యే కోరడం జరిగింది. అందులో భాగంగానే శుక్రవారం టెండరు ప్రక్రియ పూర్తి చేసుకొన్న డ్రోన్ యంత్రానికి ముందుగా పటేల్ కుంట చెరువు వద్ద ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ లు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది.డ్రోన్ యంత్రంతో ఏర్బిసైడ్ ద్రావణం పిచికారి పనులు ప్రారంభించడం పిచికారీ చేసిన వెంటనే గుర్రపు డెక్క పూర్తిగా ఎండిపోతుందని దీనివల్ల దోమల సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది.తొందరలోనే పటేల్ కుంట చెరువులోకి వస్తున్న మురుగునీటిని డైవర్షన్ చేయడానికి ఏర్పాటు చేసిన పైప్లైన్ పనులను పూర్తి చేయించి చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని తెలియజేశారు.అలాగే హెచ్ఎంటి నగర్ చెరువు వలే పటేల్ కుంట చెరువు చుట్టూ కూడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేసి వాకింగ్ చేసుకునేందుకు వీలు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.మరో వారం రోజుల్లో పటేల్ కుంట చెరువులోకి ఎఫ్ టిసి యంత్రాన్ని తీసుకువచ్చి చెరువులోని గుర్రపు డెక్కన్ పూర్తిగా తీపిస్తామని కార్పొరేటర్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి రాగిడి లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్,ఎంటమాలజీ ఎస్ఈ. మాధవరెడ్డి ఏఈ. ఎంటమాలజీ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే





**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 4(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా లక్డీకాపూల్ లోని మెట్రో స్టేషన్ సమీపం చౌరస్తాలో తొమ్మిది అడుగుల ఎత్తు గల 450 కిలోల బరువుతో కాంస్య విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పింది. ఈ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వంలో 16సార్లు ఆర్థికశాఖ మంత్రి హెూదాలో రోశయ్య బడ్జెట్ ప్రవేశపెట్టి సరికొత్త రికార్డు సృష్టించారని రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా ఎదిగారని అయన పదవులకే వన్నే తీసుకు వచ్చారన్నారని మల్లికార్జున ఖర్గే కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖర్గె సభకు తరలిన మల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు



**ఉప్పల్,జూలై 04 (సూర్యరేఖ)** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిల ఆదేశాల మేరకు 5వ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.జైబాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జరిగే బహిరంగ సభకు మల్లాపూర్ డివిజన్ నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్,దంతూరి రాజు, కోయగూర బాలరాజ్,బెల్లం శ్రీనివాస్,జెమిలా బేగం, నందులాల్ మనోహర్ ఉపేందర్ జయంత్, నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

## తలసేమియా చిన్నారుల కోసం 50 వేల యూనిట్ల రక్తాన్ని సేకరిస్తాం..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..




**కామారెడ్డి,జూలై04(సూర్యరేఖ)**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా ఐవిఎఫ్ సేవాదళ్ అధ్యక్షులు ముస్తాల సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ...ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని 50 వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం అందజేస్తామని, ఇప్పటివరకు తలసేమియా చిన్నారుల కోసం 3500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో నమోదు కావడం జరిగిందని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు,ప్రతినిధులు తోట రాజశేఖర్, రామకృష్ణ,ప్రణీష్,నరసయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కోర్టు పిపిగా వెంకటేష్ నియామకం..



**నిజాంపేట,జులై04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కోర్టు ప్రాసిక్యూటర్ గా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడెం వెంకటేష్,ను ప్రభుత్వం నియమించింది.గత కొద్ది రోజులుగా మెదక్ కోర్టులో అడ్వకేట్ విధుల్లో కొనసాగిన ఆయనకు పబ్లిక్ పాసిక్యూటర్ గా నియమించినందుకు ప్రభుత్వానికి తోటి లాయర్లు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ కోర్టు పీపీగా నియమితులైనందుకు తోటి స్నేహితులందరూ కలిసి గ్రామంలో మిఠాయిలు పంచి టపాకాయలు పేల్చి ఆనందం వ్యక్తం చేస్తూ స్నేహితునికి శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరగా కోలుకోవాలని కుంకుమార్చన..



**కొల్చారం,జులై 04(సూర్యరేఖ)** మెదక్ పార్లమెంట్ ఎంపీ రఘునందన్ రావు గత కొంతకాలంగా కాలు గాయంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కొల్చారం మండలం బిజెపి పార్టీ నాయకులు శుక్రవారం ఆయన పేరు మీద ఏడుపాయల అమ్మవారి దర్శించుకుని కుంకుమార్చన చేపించి ఇటీవల కాలు శస్త్ర చికిత్స తీసుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీ ఆయన నివాసంలో పరామర్శించి వారికి అమ్మవారి ప్రసాదం అందజేశామని బిజెపి పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఘన్ పూర్ హరీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు రవిగౌడ్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చిట్కుల గిరి,గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పూల్ సింగ్,బిజెపి జిల్లా నాయకులు పల్వంచ రాజేందర్ గౌడ్,పుట్టి ప్రకాష్,మండల సీనియర్ నాయకులు మహేష్ యాదవ్,హర్షవర్ధన్ రెడ్డి,మందాపూర్ బిజెపి గ్రామ అధ్యక్షులు శేఖర్ ముదిరాజ్,యెనిగండ్ల బూత్ అధ్యక్షులు లింగం నాయి,రంగంపేట బూత్ అధ్యక్షులు గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





**విద్యార్థులకు నోటు పుస్తకాలు ప్లేట్లు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై04(సూర్యరేఖ)** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం వెస్లీ హైస్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి,లు హాజరయ్యారు.నాచారం డివిజన్ లో వెస్లీ హైస్కూల్ మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి,లు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి,బ్యాచ్,లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్,ప్లేట్లు,అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి, బ్యాచ్లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ మేడల మల్లికార్జున్ గౌడ్,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం నుండి ఖర్గే సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





**ఉప్పల్,జూలై 04(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం నుండి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి,ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎల్బీ స్టేడియంలో జరిగిన ఖర్గే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు,కేసి వేణుగోపాల్,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్,ఏఐసీసీ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క,ఇతర మంత్రులు, టీపీసీసీ సీనియర్ నాయకులు నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,బొజ్జ రాఘవరెడ్డి తవిడబోయిన గిరిబాబు,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సర్వీ మురళిగౌడ్,ఉప్పల్ ఏబ్లాక్ జనరల్ సెక్రెటరీ, వినోద్ ముదిరాజ్, ఏఐవైసీ ఎక్స్ కోఆర్డినేటర్,జలీల్ పాషా ఏబ్లాక్ మైనారిటీ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి,గ్రేట్ హైదరాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు,బెజ్జం యాదగిరి రమేష్ గౌడ్,పప్పు గణేష్,నాగేశ్వర్ రెడ్డి రాజేష్ సాయి నితీష్,ఉమేష్,ఉడుత శివ,వినీత్,ఎన్ఎస్ యుఐ మాజీ అధ్యక్షులు మను బ్రహ్మ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మధు, అప్పు విష్ణు వినయ్ శిమద్రి మని,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రాజిరెడ్డి..**

**నిజాంపేట,జులై04(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో రాజిరెడ్డి పర్యటించి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే ప్రతి వారం నీటి తొట్టిలను శుభ్రపరచుకోవాలన్నారు.పాత టైర్లు కొబ్బరి బొండాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని వాటిపై దోమలు వాలి కుట్టినట్లయితే డెంగ్యూ,మలేరియా,జ్వరాలు వ్యాప్తి చెందుతాయన్నారు.ఈ వర్షాకాలం సీజన్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు పాటుపడినట్లయితే గ్రామస్తులు అంత ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.



## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు..



**నిజాంపేట,జులై4(సూర్యరేఖ)** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంత రావు,లు హాజరవుతున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బాజా రమేష్ వై.వెంకటేషం,బోమ్మన మల్లేశం,కాకి రాజయ్య,బిక్షపతి,మెట్టు వెంకట్ ఎల్లా గౌడ్,శ్రీనివాస్,భరణి, రవి,తదితరులు పాల్గొన్నారు

## ప్యాంటు జేబులో పేలిన ఫోన్..యువకుడికి తీవ్ర గాయాలు



**రాజేంద్రనగర్,జూలై 04(సూర్యరేఖ)** ఓ యువకుడి జేబులో ఉన్న స్మార్ట్ ఫోన్ ఒక్కసారిగా పేలిపోయింది.దీంతో ఆ యువకుడి తొడకు తీవ్ర గాయమైంది.వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి అత్తాపూర్‌లో వెలుగు చూసింది.అత్తాపూర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు వివో కంపెనీకి చెందిన స్మార్ట్ ఫోన్ వినియోగిస్తున్నాడు.ఇక తన ప్యాంటు జేబులో పెట్టుకుని నడక కొనసాగిస్తుండగా...అది ఒక్కసారిగా శబ్దం వచ్చి పేలిపోయింది.జోబులో మంటలు రావడంతో అతని తొడకు,కాలికి తీవ్ర గాయాలయ్యాయి.అప్రమత్తమైన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుడికి వైద్యులు చికిత్స అందించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శ్రీనివాస్ పెయింటర్‌గా పని చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు పోరాటం నేటి తరానికి స్ఫూర్తి..

**దేవర శ్రీనివాస్.**



**నాంపల్లి, హైద్రాబాద్,జూలై 4(సూర్యరేఖ)** ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి వారిని ముప్పు తిప్పలు పెట్టారని అన్నారు.అల్లూరి సీతారామరాజు విప్లవకారుడుగా స్వాతంత్ర సాధన కోసం మన్యం ప్రజలకు అండగా నిలచి బ్రిటిష్ పాలకులకు నిద్ర లేకుండా చేశారని బ్రిటిష్ పాలకులు అల్లూరి సీతా రామరాజును కపటంతో మట్టుపెట్టారని అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి, మనకందరకు ఆదర్శప్రాయం అని దేవర శ్రీనివాస్ అన్నారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిక్షణ కోసమే వైద్య శిబిరం





**బెల్లంపల్లి,జులై 04(సూర్యరేఖ)** పారిశుధ్య కార్మికులు,మహిళ సంఘాల సభ్యురాళ్ల ఆరోగ్య పరిరక్షణ కోసమే ఉచితంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్ అన్నారు.బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులకు మహిళ సంఘాల సభ్యురాళ్లకు ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతూ...** కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలు మరులేనివని నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు.ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.పారిశుద్య కార్మికులు స్వయం సహాయక సంఘ మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ సాధారణ జబ్బులపై వైద్య పరీక్షలు ఎన్జీవో సంస్థ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందచేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేశ్,మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్లు సుచరిత సహన సౌజన్య శిరీష రామక్రిష్ణ ఆఫీస్ సిబ్బంది,మేనేజర్ మజర్,డిఈ సాయి కిరణ్,సునిల్ సానీటరీ ఇన్స్పెక్టర్ సునీల్,మెప్మా సిబ్బంది టీఎంసీ దుర్గయ్య,సి,ఈ,ఓ కిషోర్ రుక్సనా ఆర్పీ అరుణ, ఆర్పీలు ఎ,ఎన్ ఎం,లు రూబీయా,విమల,మెడికల్ సిబ్బంది సంతోష్ రుక్మిణి,శ్రీనివాస్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి నూతన కమిటీ





**హైదరాబాద్,జూలై 04 (సూర్యరేఖ)** జిహెచ్ఎంసి అవుట్ సోర్సింగ్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ జన సమితి అనుబంధ కార్మిక విభాగం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు.నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రాన్స్పోర్ట్ జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జహీర్ ను,అధ్యక్షుడిగా కే.బాలరాజును ప్రధాన కార్యదర్శి గా జగదీష్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ. జిహెచ్ఎంసిలో కార్మికులందరూ సామాజిక బాధ్యతను కుటుంబ బాధ్యతగా స్వీకరిస్తున్నారని, వారి పనికి సరైన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.జిహెచ్ఎంసిలో కార్మికుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి మన యూనియన్ పని చేయాలని సూచించారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నరసయ్య మాట్లాడుతూ...రానున్న కాలంలో నగరవ్యాప్తంగా యూనియన్ బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జన సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను ఇప్పించడంలో కోదండరాం సార్ కృషి చేశారని కొనియాడారు. ఇప్పటికే కొన్ని సమస్యలు పరిష్కరించామని మరికొన్ని సమస్యలను కోదండరాం సార్ సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీకి ఉపాధ్యక్షులు గా బి.యాదగిరి సయ్యద్ ఫయాజ్ జెడి కుమార్ బి.రాజు భూపతి,బి.అశోక్లను ఎన్నుకోగా అడిషనల్ సెక్రటరీగా టీ.మురళి ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్ కృష్ణ కోశాధికారిగా భగవతి రెడ్డిలను మహిళా సెక్రటరీగా వరలక్ష్మిలను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులను వివిధ జోన్ అధ్యక్షులను నూతనంగా ఎన్నుకున్నారు.

# వాక్ ఏ థాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీజీసీఏబీ ఎండీ.వైకే రావు





**రాజేంద్రనగర్,జులై04(సూర్యరేఖ)** అంతర్జాతీయ సహకార సంవత్సరం(2025) సందర్భంగా సహకార శిక్షణ సంస్థలైన టీజీసీఏబీ-సీటీఐ ఐసీఎంలు ఉమ్మడిగా వాక్-ఎ-థాన్ కార్యక్రమాన్ని నిర్వహించాయి.టీజీసీఏబీ ఎండీ వైకే రావు ఈ కార్యక్రమాన్ని సహకార జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ రెండు సహకార శిక్షణ సంస్థల ఉద్యోగులు శిక్షణార్థులు అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు మనం ఈ అంతర్జాతీయ సహకార సంవత్సరం (2025)ను సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనే నినాదంతో పాటిస్తున్నామని నొక్కి చెబుతూ,స్థిరమైన అభివృద్ధి ఆర్థిక స్థితిస్థాపకత పేదరికం తగ్గింపు,ఉపాధి కల్పన వంటి విధానాలపై ప్రజలకు సహకార సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు.సహకార విధానాల నినాదాలతో రాజేంద్రనగర్ వీధులు మార్మోగాయి.ఈ వాక్-ఎ-థాన్ కార్యక్రమంలో వైకే రావు,ఎండీ రాయప్ప, డైరెక్టర్ సీటీఐ గణేషన్ డైరెక్టర్ ఐసీఎం ఉద్యోగులు శిక్షణార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే స్మృతి సమితి ఆధ్వర్యంలో జులై 6న ముదిగొండ ఈశ్వరయ్య 83 వ జయంతి సభ




**నాంపల్లి,జూలై04(సూర్యరేఖ) :** మహాత్మ-జ్యోతిబాపూలే సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లిన గొప్ప సమాజ శ్రేయోభిలాషి సమానత్వ పోరాట యోధుడు తెలుగు రాష్ట్ర ప్రజలకు మహాత్మా జ్యోతిబాపూలేను జ్యోతిబా పూలేను పరిచయం చేసిన పితామహుడు ముదిగొండ ఈశ్వరయ్య యని,బొగ్గులకుంటలోని ప్రగతి మహావిద్యాలయం ప్రక్కన ఆదిత్య హాస్పిటల్ బిల్డింగ్ బీసీసీ ప్రాంగణం రెండవ అంతస్తులో ఈ నెల 6వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటలకు ముదిగొండ ఈశ్వరయ్య జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని మహాత్మ జ్యోతిబా పూలే స్మృతి సమితి ప్రధాన కార్యదర్శి సతీష్ ముదిగొండ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



**మందమర్రి,జూలై04(సూర్య రేఖ)** సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తమిళనాడు,కర్నాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జిఎం జి.దేవేందర్ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ..కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా వేమూరులో జన్మించారని,గుంటూరు హిందూ కళాశాల,ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడని అన్నారు.ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున,రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారని,కొణిజేటి రోశయ్య 1968లో మొదటి సారి,1974,1980 లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని,ఆయన 2009,సెప్టెంబరు 3 నుండి 2010, నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారనీ గుర్తు చేశారు.ఆర్థికమంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేసి,15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆర్థికమంత్రిగా ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఆయన అనేక రకాలుగా సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ,జిఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి చేప

**ఓవైపు ఏసీబీ దాడులు..మరోవైపు వలకు చిక్కుతున్న అవినీతి చేపలు**

**మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్ నవీన్**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జులై04(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా ఉద్యోగం నిర్వహిస్తున్న నవీన్ శుక్రవారం ఓ రైతు దగ్గర నుండి రూ.10 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. భీమారం మండలానికి చెందిన ఓ రైతుకు సంబంధించిన భూమి విషయంలో డిప్యూటీ తాసిల్దార్ నవీన్ రూ.15 వేలు డిమాండ్ చేయగా రైతు అంత డబ్బు నాతో కాదు అని చెప్పడంతో రైతును స్థానిక మండల రెవెన్యూ కార్యాలయానికి పిలిపించి చివరగా పదివేల రూపాయలు ఇవ్వమని డిమాండ్ చేశారు.గత్యంతరం లేక రైతు ఏసీబీ అధికారులను సంప్రదించగా రైతు దగ్గర పదివేల రూపాయలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు.నవీన్ గతంలో జన్నారం లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసి బదిలీలో భాగంగా కోటపల్లి మండలానికి వచ్చి విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడి కటకటాల పాలయ్యారని తెలుస్తుంది.

# ఈ నెల 8 నుంచి పీజేటీఎస్ఏయూ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి కౌన్సిలింగ్






**రాజేంద్రనగర్,జులై04(సూర్యరేఖ)** : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికై కౌన్సిలింగ్ జులై 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లుగా విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్ విద్యా సాగర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై పాలీసెట్ ర్యాంకు తప్పని సరి అని వివరించారు.కౌన్సిలింగ్ కు హాజరయ్యే ర్యాంకుల వివరాలు ఆయా తేదీలు వివరాలు మొదలైనవి విశ్వవిద్యాలయ వెబ్ సైట్ పై చూడగలరని రిజిస్ట్రార్ తెలిపారు.ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యే అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు నిర్దిత ఫీజును కూడా తీసుకురావాలని రిజిస్ట్రార్ తెలిపారు.సీట్ల కేటాయింపు పాలీసెట్ ర్యాంక్ ల ఆధారంగా జరుగుతుందన్నారు.రిజర్వేషన్ ల నిబంధనలకు లోబడి కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.కౌన్సిలింగ్ కు సంబంధించిన ఇతర వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు.

# జూలై 9 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**కేకేఓసిపై సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ద్వార పిలుపు నాలుగు లేబర్ కోడ్ లపై ఐఎఫ్ టియు జాతీయ కమిటీ ప్రచురించిన బుక్ లెట్,కార్మికుల సమక్షంలో విడుదల**







**బెల్లంపల్లి,జులై04(సూర్య రేఖ)** కార్మికుల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని ఐఎఫ్టియూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. గేట్ మీటింగ్ లో 4 లేబర్ కోడ్ లపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ. 4.లేబర్ కోడ్ల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ నిరుద్యోగు లకు ఉద్యోగాలు సమాన పనికి సమాన వేతనాలకై,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని,జులై 9 న జరిగే సమ్మెలో పాల్గొనాలని,కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు.ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరే ట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదన్నారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాల ను నిలిపివేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని,తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదిత ర 17 డిమాండ్లతో జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు.బిజెపి నరేంద్ర మోడీ ప్రభు త్వం అధికారంలోకి రాగానే వెంటనే రూ.2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామ ని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు. ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే ఇన్సూరెన్స్ పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు.ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు.దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు. నాలుగు లేబర్ కోడుల రద్దు,దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ,ఉద్యోగ భద్రత వేతనాల పెరుగుదల,ఉపాధి,దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఫిట్ కార్యదర్శి మౌనిక,టిఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి టి.మణి రామ్ సింగ్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి, రాజన్న,సెంట్రల్ సెక్రటరీ,దేవి సత్యం టీజీఎల్ బికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ టిఎన్టియుసి నాయకులు అఫ్సర్ ఖాన్ మేకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు సింగరేణి క్వార్టర్లు కేటాయించండి

**టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జీఎంకు వినతిపత్రం**



**మందమర్రి,జులై04(సూర్య రేఖ)** సింగరేణి ఏరియా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సింగరేణి క్వార్టర్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు,కార్యదర్శులు సత్యగౌడ్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ కు వినతి పత్రం అందజేశారు.శు క్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయ ఛాంబర్లో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిఎం దేవేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొక్కే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు మాట్లాడుతూ..సింగరేణి ప్రగతి యజ్ఞంలో మేము సైతం భాగస్వాములుగా కొనసాగుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా,ప్రజా క్షేత్రంలోని సమస్యలను ప్రభుత్వం ముందుంచి,వాస్తవ విషయాలను బాహ్య ప్రపంచానికి అందించాలనే తపనతో ఎటువంటి ఆదాయం లేకుండా స్వయంకృపారాధనతో అక్షర పోరాటం చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఏరియాలో కాలిగా ఉన్న సింగరేణి సంస్థ క్వార్టర్ లను యాజమాన్యం కేటాయించాలని కోరామని తెలిపారు. కార్మికులకు పాఠకుల ముందు నిజ స్వరూపాన్ని బహిర్గతం చేసే క్రమంలో ఎన్నో ఆంక్షలు అవరోధాలను తట్టుకుంటూ,ప్రతి సమస్యను తమ భుజస్కంధాలపై వేసుకుని అహర్నిశలు వార్తలకై పరుగులు పెడుతూ ప్రతి సమస్య పట్ల వారధిగా కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులపై సింగరేణి యాజమాన్యం మానవీయ దృక్పథంతో మాపై సానుభూతి చూపించాలని కోరారు.ప్రస్తుతం సింగరేణి క్వార్టర్ లలో నివాసం ఉంటున్న పాత్రికేయులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా వారికే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ లు శ్రీనాథ్ మడ్డి వేణు గోపాల్ గౌడ్,జిల్లా జాయింట్ సెక్రటరీ సుమన్,కోశాధికారి భాస్కర్,సెక్రటరీ సురేష్,పట్టణ పాత్రికేయులు వలస మణిరాజ్,కోడం రవీందర్ ప్రభాకర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## జులై 31న వ్యవసాయ వర్సిటీ స్నాతకోత్సవం.






**రాజేంద్రనగర్,జులై04(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 55 వ స్నాతకోత్సవాన్ని జూలై 31 వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జీఈ సీహెచ్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈ స్నాతకోత్సవం జరగనుందని ఆయన తెలిపారు.గత 2021 నవంబర్ 1 నుంచి 2022 అక్టోబర్ 31 కాలం మధ్య చదివి ఉత్తీర్ణులైన 153 మంది పీజీ,పీహెచ్ డీ విద్యార్థులకు 691మంది యూజీ విద్యార్థులకు పట్టాలను ఈ స్నాతకోత్సవంలో ప్రధా నం చేయనున్నట్లు ఆయన వివరించారు.అత్యుత్తమ మెరిట్ సాధించిన 33 మంది అండర్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు,14 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు స్వర్ణ పతకాలు అందజేయనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.ఈ స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సూచనలు,అడ్మిట్ కార్డు,డ్రెస్ కోడ్ వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో జూలై 20వ తేదీ 2025 నుంచి అందుబాటులో ఉంటాయని రిజిస్ట్రార్ వివరించారు.

## డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు..

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం..**
**రూ.19 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం.**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,జూలై 04 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతున్నామని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ మాపుల్ టౌన్ లో రూ.19 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ తో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో భవిష్యత్‌లో ఎలాంటి మురుగు సమస్య తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేపడుతున్నామని అన్నారు.ముఖ్యంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల్లో భాగంగా మంచినీటి,డ్రైనేజీ పైపులైన్ల ప్రక్షాళన, రహదారుల అభివృద్ధి,పార్కుల సుందరీకరణ,కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థలను ఎంతో అభివృద్ధి చేసి దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేశామని ఎమ్మెల్యే అన్నారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు.అనంతరం కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్ మాట్లాడుతూ... డివిజన్‌లో మౌలిక వసుతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ జలమండలి జనరల్ మేనేజర్ స్వాతి,పలుగు చెరువు మహేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్,పడమటి శ్రీధర్ రెడ్డి,సామ ఇంద్రపాల్ రెడ్డి, నత్తి ధనుంజయ,టి.ప్రేమ్ గౌడ్,దేవిడ్,లలిత్ వర్రీ, మాదూరి ప్రభాకర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి,రమాదేవి, షౌకత్ అలీ, శ్రవణ్ కుమార్,యాదమ్మ యాదవ్, జీవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా






**మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,జులై04(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ చొరవతో పని చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఎంప్లాయీస్ కాలనీలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రక్కన గత 6 నెలల క్రితం 11కేవీ విద్యుత్ శక్తి సరఫరా కొరకు స్తంభాలను నాటి కేబుల్ వైర్ వచ్చి ఉన్నా వృధాగా ప్రక్కన వేసి కనెక్షన్ ఇవ్వకుండా ఉండడం విచిత్రంగా ఉందని,పాఠశాలలో చదివే 300 విద్యార్థులకు ప్రమాద పరిస్థితి ఉందని స్థానికులు వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడ సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కుంభగళ్ళ ధనరాజ్,ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్ ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్ భానుచందర్ మహమ్మద్ ఆరీఫ్,సుమ నళిని షేక్ ఆరీఫ్ మాల్యాద్రి నాయుడు ప్రవీణ్ సుమన్ బాబురావు,శ్యామలేట్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే అందజేయాలి

**మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి**



**శివంపేట,జూలై04(సూర్య రేఖ) :** శివంపేట మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ శివంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే వారి అకౌంట్ లో వేయాలని శివ్వంపేట ఎంపీడీఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుండి పెండింగ్ వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలుచేయలేదు గ్రామ పంచాయతీ కార్మికుల ఖాతాల్లో ప్రభుత్వం ఒకటవ తేదీ వారి అకౌంట్‌లో వేతనాలు వేస్తామని కార్మికులకు అనేకసార్లు ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. కానీ వారి ఖాతాల్లో ఇప్పటివరకు నయాపైసా కూడా ఇవ్వలేదు.ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులచే అనేక పనులు మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చిన తర్వాత గ్రామాలలో అనేక పనులు చేయిస్తూ ఉంటుంది. తప్ప వారి ఖాతాలో డబ్బులు జమ చేసే దాంట్లో విఫలమైందని ఆయన అన్నారు.కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాల తక్షణమే వారి ఖాతాల్లో జమ చేస్తామని ఎంపీడీఓ ఎంపీఓలు హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్లు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని,జీవో నెంబర్ 51 సవరించి జివోను అమలు చేయాలి,వీరి డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్ బిక్షపతి స్వామి చంద్రయ్య శ్రీకాంత్, ఆగమయ్య, నర్సింలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను భాద్యతగా నిర్వహించాలి





**-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి....**
**-నర్సాపూర్ అర్డీఓ మైపాల్...**

**కౌల్చారం,జులై04(సూర్య రేఖ):**ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించడానికే బిఎల్ వోలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో మైపాల్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 33 మంది బిఎల్ఓలకు బూత్ స్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు వీఆర్ఏలకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని నిస్పక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు.డోర్ టు డోర్ వెరిఫికేషన్,ఫారం 6 ద్వారా ఓట్ల నమోదు గురించి వివరించారు. ఫారం 6ఏ,ఫారం 7,ఫారం 8,బిఎల్ఓ యాప్,ఓటరు హెల్ప్‌లైన్ యాప్ బిఎల్ఓ సూపర్‌వైజర్లు మాస్టర్ ట్రైనర్లు డీటీ తహశీల్దార్ ఆర్డీఓ,శిక్షణ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారి,డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ ఆర్ఐ ప్రభాకర్ సూపెర్వైజర్స్ ఏఎస్ఓ,జూనియర్ అసిస్టెంట్ లు ట్రైనింగ్ టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు అండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్

**కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటిది..**
**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**
**షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల,ను పంపిణీ**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,జూలై 04 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తహసిల్దార్ బొమ్మ రాములుతో కలిసి 501 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ పేదింటి ఆడుపచులకు వరమన్నారు.వీటిని పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చెకరుస్తున్నాయని అన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకు అందుతున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సామ ఇంద్రపాల్ రెడ్డి,పలుగు చెరువు మహేష్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, పడమటి శ్రీధర్ రెడ్డి,టి.ప్రేమ్ గౌడ్,నత్తి ధనుంజయ దేవిడ్ లలిత్ వర్రీ,బొక్క ప్రభాకర్ రెడ్డి,మాదూరి ప్రభాకర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి,రమాదేవి, షౌకత్ అలీ,శ్రవణ్ కుమార్,యాదమ్మ యాదవ్, జీవన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మకం

**ఫెర్టిలైజర్స్ అధిక ధరలకు అమ్మే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,జూలై04(సూర్య రేఖ)**కల్తీ విత్తనాలు అమ్మకం,ఫెర్టిలైజర్స్ అధిక ధరలకు అమ్మే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎరువులు విత్తనాల,సరఫరా,కల్తీ విత్తనాలు,మందుల అక్రమ అమ్మకం జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ వానాకాలం పంట సీజన్ లో రైతులకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే జిల్లాకు 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని,దాంతో పాటుగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఇప్పటికే ఉందని అన్నారు.ఇప్పటికీ జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలోని రైతులకు సొసైటీల ద్వారా అందించగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉందని అయినా యూరియా కొరతతో రైతులకు ఇబ్బంది పడుతున్నారనే సమాచారం రైతులను గందరగోళానికి గురి చేస్తుందని వ్యవసాయ అధికారులు మండలాల వారీగా రైతులకు అవసర మైన మేర అందుబాటులో ఉన్న యూరియాను ఉపయోగించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.యూరియా అందుబాటు లో ఉన్నదని సమాచారం రైతులకు అందించాలని అన్నారు.అలాగే గత సంవత్సరం ఈ సమయంలో ఎంత యూరియా రైతులకు అందించాము. ఇప్పుడు ఎంత అందించాము ఇంకా ఎంత అవసరం ఉంటదో నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ,రెవెన్యూ,పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు తరచు ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పురుగుల మందులు విత్తనాలను అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నిర్దేశిత ధరకంటే అధిక ధరలకు విక్రయించే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాకు నిర్దేశించిన 2500 ఎకరాలలో పామాయిల్ తోటల పెంపకానికి వేగంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ ఉద్యానవన అధికారులను ఆదేశించారు.సంవత్సరం పొడవునా పంట దిగుబడి వస్తూ రైతులకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై అవగాహన కల్పించి 5 ఎకరాలకు పైన భూమిని కలిగి ఉన్న రైతులను మోటివేట్ చేసి ప్రతి మండలానికి 200 ఎకరాలను టార్గెట్ గా నిర్దేశించుకుని ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్,ఏసీపీ నర్సింహారెడ్డి,జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి,ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.

# సత్వరమే బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ సేవలు




**సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి**

**మందమర్రి,జూలై04(సూర్య రేఖ)** బొగ్గు గనుల్లో పని చేస్తున్న సింగరేణి కార్మికులకు ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) సేవలు అందించేలా చర్యలు చేపట్టినట్లు సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరిపచౌరి స్పష్టం చేశారు. ఏరియాలోని జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీఎంపిఎఫ్ పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు సి-కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని తెలిపారు.అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ పెన్షన్ కు సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని అమలు చేశామన్నారు.బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్ పెన్షన్ క్లైములు సెటిల్ చేస్తున్నామన్నారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ఏరియా జిఎం దేవేందర్ మాట్లాడుతూ..ప్రయాస్ ద్వారా సీఎంపిఎఫ్ పెన్షన్ కు సంబందించిన సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్,సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ డివైపిఎం ఆసిఫ్,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,సీఎంపిఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది అన్ని గనుల సంక్షేమ అధికారులు క్లరికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవితం స్పూర్తిదాయకం




**దొడ్డి కొమురయ్య నేటి యువతకు ఆదర్శనీయుడు..**
**హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,జులై04(సూర్యరేఖ)** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్పూర్తి యువతకు ఆదర్శనీయుడని హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...తెలంగాణ తల్లి గౌరవాన్ని నిలబెట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి దశ ఉద్యమం కారుడని అన్నారు.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పోరాట యోధులను స్మరించుకునేందుకు సమావేశ హాల్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తుచేశారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజికంగా న్యాయం కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య జీవితం స్పూర్తిదాయకమని తెలిపారు.జన జాగరణకు మేల్కొలుపుగా నిలిచిన బహుజన పీడిత జనాల ఉద్యమానికి నిదర్శనంగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ప్రథమ బలిదానంగా దొడ్డి కొమరయ్య నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఆయన పట్ల గౌరవార్పణంగా నివాళులు అర్పించి సమాజ శ్రేయస్సు కోసం కులఐక్యత వికాస దశగా పనిచేయాలని సంకల్పం చేశారని కొనియాడారు. ఆయన త్యాగాలు మరువలేనివని వివరించారు.ఈ కార్యక్రమంలో కురువ సంఘం పెద్దలు మల్లేష్, కిష్టప్ప రాములు లక్ష్మణ్ రవి నామాల రాము, కురుమూర్తి,రఘు వీర్,హెచ్ పికేఎస్ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యం




**మహిళా సాధికారతే లక్ష్యం..**
**ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూలై 04(సూర్యరేఖ)** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకంలో భాగంగా రేవంతన్న భరోసా పేరుతో క్రిస్టియన్ మహిళలకు 20 మందికి ఎమ్మెల్యే కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షే పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికిప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగు చెరువు మహేష్,టి.ప్రేమ్ గౌడ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందారి శంకర్,పదమటి శ్రీధర్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి,నత్తి ధనుంజయ డేవిడ్ లలిత్ వర్రీ,మాదూరి ప్రభాకర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి రమాదేవి, షౌకత్ అలీ,శ్రవణ్ కుమార్ యాదమ్మ యాదవ్, జీవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,జూలై04(సూర్య రేఖ)** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం ప్రజలకు అందుతుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు.నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని కాంగ్రెస్ పాలనలో మహిళలకు సమచిత న్యాయం కలుగుతుందని ఆమె అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం పథకం చేపట్టామని రైతులకు బోనస్ లు ఇచ్చి రైతే రాజు అనే మాటను కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60 వేల ఉద్యోగాల నియామకాలు ఇచ్చామని ఆమె గుర్తుచేశారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## బిఎల్వోల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో రమాదేవి..




**రామాయంపేట,జూలై04(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రం లోని వివేకానంద పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం నాడు మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ..బూతు లెవెల్ ఆఫీసర్లకు,బిఎల్వోలకు ఎవరు ఓటరుగా నమోదు అవుతారు అనే విషయాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.బుత్ లెవల్లో విధులు నిర్వహించే వీరికి ఓటరు నమోదుపై,కొన్ని ప్రధాన చట్టపరమైన నిబంధనలను సూచిస్తున్నట్లు తెలియపరచారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రజనీకుమారి,బూత్ లెవెల్ ఆఫీసర్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన డాక్టర్ మోహన్ నాయక్



**రామాయంపేట, జూలై04(సూర్య రేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు లక్ష్మీనా రాయణ భిక్కనూరు జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కంటైనర్ ఢీకొని మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ శుక్రవారం నాడు బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆ తల్లి దుఃఖానికి అవధులు లేవు లక్ష్మీనారాయణను తలుచుకొని బోరున విలపించారు.మోహన్ నాయక్ ఆ తల్లిని ఓదార్చి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,లీలా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమరభేరికి బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...

**-గ్రామస్థాయి నాయకులకు సముచిత స్థానం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం....**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్...**



**కొల్చారం,జులై04(సూర్య రేఖ):** రాజ్యాంగ పరిరక్షణ విలువలను హక్కుల ను ప్రతి ఒక్కరికి తెలియాలనేది మల్లిఖార్జున ఖర్గే సభ యొక్క ముఖ్య ఉద్దేశమని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ గ్రామ పట్టణ స్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సభకు మండలంలోని వివిధ హోదాలో ఉన్న గ్రామస్థాయి నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ..గత పాలకులచే వ్యవహార శైలి వలన రాజ్యాంగ విలువలు తెలియకుండా పోయాయని అందుకే నేడు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీనితో పాటు గ్రామ పట్టణ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులచే సమ్మేళనంతో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను తెలుసుకోవడం దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారి అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నా రని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్ మధుసూ దన్ రెడ్డి,అశోక్,మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం శ్రీనివాస్ వడ్ల భారతమ్మ లక్ష్మిపతి,జనార్దన్ రెడ్డి,పహాడ్ ఆగం గౌడ్ తదితరులు ఉన్నారు.

## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్






# మహేష్, రాజమౌళి సినిమా ఆ ఓటీటీలోనే...

దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి29 సినిమా ఇప్పుడు మన దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ సినీ వర్గాలను ఆకర్షిస్తోంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ హక్కుల్ని విక్రయించారంటూ వస్తున్న వార్తలు కూడా సంచలనంగా మారాయి. దీనికి కారణం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈ సినిమా ఓటీటీ హక్కుల ధర పలకడమే. ఇప్పటి దాకా ఓటీటీలో అత్యధిక ధర పలికిన చిత్రంగా రాజమౌళి, రామ్‌చరణ్,ఎన్టీయార్‌ల సినిమా ఆర్ఆర్ఆర్ నిలుస్తోంది. ఆ తర్వాత సుకుమార్, అల్లు అర్జున్‌ల పుష్ప 2, లోకేష్ కనగరాజ్ హీరో విజయ్‌ల తమిళ చిత్రం లియో, అట్లీ, షారూఖ్‌ఖాన్‌ల హిందీ చిత్రం జవాన్, ప్రశాంత్ నీల్, ప్రభాస్‌ల సలార్, ఓంరౌత్, ప్రభాస్‌ల ఆదిపురుష్, సిద్ధార్థ్ ఆనంద్, షారూఖ్ ల పఠాన్ చిత్రాలు నిలుస్తున్నాయి ఇవన్నీ రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మధ్య చెల్లించి నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లు స్వంతం చేసుకున్నట్టు సమాచారం. వీటిలో ఆదిపురుష్, పఠాన్, పుష్ప2 తప్ప మిగిలినవన్నీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోనే పడ్డాయి. తద్వారా భారతీయ సినిమాలకు అత్యధిక రేట్లకు కొనుగోలు చేయడంలో ఎవరికీ అందనంత స్థాయిలో నెట్‌ఫ్లిక్స్ దూసుకుపోతోంది. అదే క్రమంలో మరోసారి తన సత్తా చాటిన నెట్‌ఫ్లిక్స్ ఎస్ఎస్ఎంబి 29 హక్కుల్ని కూడా దక్కించుకుందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మరే చిత్రానికి పెట్టనంత ధరను చెల్లించి ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని తెలుస్తోంది. తద్వారా ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద నాన్-థియేట్రికల్ డీల్స్‌గా నిలుస్తోందని సమాచారం. రాజమౌళి మునుపటి చిత్రం ఆర్ఆర్ఆర్ సైతం నెట్‌ఫ్లిక్స్‌లోనే ఆ సినిమాను కూడా భారీ ధరకు కొనుగోలు చేసిన నెట్‌ఫ్లిక్స్ ప్రారంభంలోనే అద్భుతమైన వీక్షక విజయం అందుకుంది, అంతేకాక ఆ సినిమా పాట ఆస్కార్ అందుకోవడంతో నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి కాసుల పంట పండింది. ఆ అవార్డ్ ద్వారా వచ్చిన ప్రపంచవ్యాప్త గుర్తింపుతో ఓటీటీలో ఆ సినిమాకు వీక్షకులు వెల్లువెత్తారు. దాందో ఆర్ఆర్ఆర్‌కి భారీ ధర చెల్లించినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ భారీ లాభాలను ఆర్జించడానికి ఇదో కారణం. ఈ నేపథ్యంలో రాజమౌళి చిత్రాలపై గురి కుదిరిన నెట్‌ఫ్లిక్స్ చాలా ముందస్తుగానే ఓటీటీ హక్కులపై కన్నేసింది. అపజయాలు అంతే తెలియని దర్శకుడు రూపొందిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చిత్రంలో ప్రియాంక చోప్రా వంటి ఇంటర్నేషనల్ స్టార్ ఉండడం అంతర్జాతీయ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకునే అంశమే. అందుకే ఈ చిత్రం అత్యంత భారీ ధర పలికింది అనుకోవచ్చు. వచ్చే 2027లో విడుదల కానున్న ఈ భారీ చిత్రం ఇంకెన్నో సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ‘విశ్వంభర’లో ఊహించని ట్విస్ట్.. చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను ‘విశ్వంభర’ సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. ‘విశ్వంభర’ సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## ‘పుష్ప 2’ రికార్డు బ్రేక్ చేసిన ‘హరి హర వీరమల్లు’..

# 24 గంటల్లోనే రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగ్‌లు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,